శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
# వార్త



## అర్హులకు పింఛన్లు మంజూరు చేయండి
### అసెంబ్లీలో కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు, నవంబర్ 14, ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో అర్హులైన వారికి కాకుండా అనర్హులకు కొందరికి పింఛన్లు వస్తున్నాయని, వాటిని నిశితంగా పరిశీలించి అర్హత కలిగిన వారందరికీ పింఛన్లు అందేలా దృష్టి పెట్టాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గురువారం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం అనర్హులు చాలా మందికి పింఛన్లు మంజూరు చేసిందని, ఈ కారణంగా అర్హత కలిగిన వారు పింఛన్లు పొందలేకపోయారన్నారు. నిత్యం సచివాలయానికి కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని వాటిపై సచివాలయాల్లో ఆశించిన మేర స్పందన లేదన్నారు. కోవూరు నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో ప్రస్తుతం ఇదే పరిస్థితి నెలకొందన్నారు. అర్హత కలిగిన వారందరికీ పింఛన్లు మంజూరు అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రెండవసారి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామికి సేవ చేసుకునే భాగ్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పించారని, ఇందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర ఎంఎస్ఎంఈ సర్ ఎన్ఆర్ఐ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక భద్రత కింత ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. అనర్హులకు పింఛన్లు అందించడంపై ఇప్పటికే కార్యాచరణ ప్రణాళికలు రూపొందించామని, అటువంటి వారిని తొలగించి అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వం పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటుందన్నారు.

## వైకాపా జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులుగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు,నవంబరు14 ప్రభాతవార్త-విద్య** వైకాపా సోషల్ మీడియాప్రతినిధులను అక్రమ కేసులనుండి కాపాడేందుకు వైకాపా జాతీయ అధ్యక్షులు,మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్నీ జిల్లాల్లో వైకాపా జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీలను నియమించారు. ఇందులో భాగంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఈ కమిటీలో కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డితో పాటూ తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, వైకాపా నెలూరు నగర ఇన్‌చార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలు ఎంపికైయ్యారు. ఈ మేరకు ఆపార్టీ కేంద్ర కార్యాలయ ం నియామక పత్రాలను గురువారం విడుదల చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతు తమ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి తమకు అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తామన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో తమ పార్టీ కార ్యకర్తలు,నాయకులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అండగా ఉండామన్నారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం దీనికి సంబందించిన పూర్తికార్యాచరణ రాపోందించనున్నామని స్పష్టంచేశారు. ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు బయపడేది లేదన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలను పక్కాగా నిర్వహణ
### ఆర్ డీ ఓ అనూష



**నెల్లూరు అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త** జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలను పక్కాగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధం కావాలని నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలక్షన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్షన్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ, ఉపసంహరణ, పోటీలో నిలిచిన అభ్యర్థి, ఏకగ్రీవంగా ఎంపికైన అభ్యర్థి ప్రకటన మొదలైన అంశాలకు సంబంధించి సోమశిల ప్రాజెక్టు ఎస్ఈ వెంకట రమణారెడ్డి, ఈఈ మల్లికార్జున పవర్‌పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అనూష మాట్లాడుతూ నెల్లూరు డివిజన్ పరిధిలోని అధికారులందరూ పూర్తిస్థాయిలో అన్ని అంశాలను అవగాహన చేసుకుని ఎన్నికల సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎన్నిక ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. త్వరలోనే అన్ని మండల కేంద్రాల్లో పివోలు, ఏపివోలకు కూడా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఇ అంకమ్మరావు, డిఇలు, ఏఇలు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మేయర్



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 14,ప్రభాతవార్త:** మనదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతదేశ వ్యాప్తంగా నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవాన్ని వేడుకగా జరుపుకుంటారని మేయర్ స్రవంతిజయవర్ధన్ తెలియజేశారు. స్థానిక మద్రాస్ బస్టాండ్ కూడలిలోని జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశానికి ఎక్కువ కాలం ప్రధాన మంత్రిగా సేవలందించిన నెహ్రూ తనదైన దార్శనికత, ముందుచూపుతో దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని, చిన్నారులను ఆప్యాయంగా పలకరించే వారికి కానుకలు అందజేసి ప్రోత్సహించేవారని తెలిపారు. చిన్న పిల్లలు కూడా పండిట్ నెహ్రూ అంటే గొప్ప అభిమానాన్ని చూపేవారని అందుకనే చాచా నెహ్రూ అని చిన్నారులంతా పిలిచేవారని మేయర్ తెలియజేశారు. నెహ్రూ లాంటి మహనీయుల ఆదర్శాలను గుర్తు చేసుకుంటూ, ఆచరించడం ప్రతిఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని మేయర్ ఆకాంక్షించారు.

## పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు అవసరం



**సైదాపురం,నవంబర్ 14, ప్రభాతవార్త** ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే ప్రణాళికలు ఏర్పాటు చేయడం చాలా అవసరం అని, నెల్లూరు జిల్లా జడ్పీ సీఈఓ మోహన్‌రావు తెలిపారు. స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు, మండల అధికారులకు గురువారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ మోహన్‌రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే అన్నిశాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో గ్రామ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ అంశాలను ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా పొందుపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు చిత్తలూరు పోలయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, ట్రైన్లు జిలాని, రాఘవేంద్ర, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పాదచారుడిని ఢీ కొట్టిన ఆటో.. అక్కడికక్కడే మృతి



**కందుకూరు, నవంబర్ 14, ప్రభాతవార్త** కందుకూరు పట్టణం కోవూరు రోడ్డు శ్రీ గాయత్రి ఒలంపియాడ్ స్కూల్ సమీపంలో నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన శ్రీరామ్ ఆంజనేయులు గురువారం ఉదయం తన నివాసం నుండి నడుచుకుంటూ దుర్గ మాత గుడికి వెళ్తుండగా వెనుక వైపు నుంచి వస్తున్న ఆటో వేగంగా ఢీకొట్టింది. ఆంజనేయులు తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పట్టణ ఎస్సై సాంబశివయ్య కేసు నమోదు చేసి మృతదేహాన్ని స్థానిక ఏరియా వైద్యశాలకు తరలించారు.

## సీఎం చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపిన జ్ఞానేంద్ర



**నెల్లూరు, నవంబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయు డు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణలకు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొ రేషన్ డైరక్టర్‌గా నన్ను నియిమించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కంచి జ్ఞానేంద్ర తెలిపారు. గురువారం నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో ఉన్న తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో అగ్నికుల క్షత్రియ కులస్తుల కార్పొరేషన్ డైరక్టర్‌గా నియమితులైన సందర్భంగా కంచి జ్ఞానేంద్ర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై ఈ బాధ్యతను ఉంచిన నాయకులతో శభాష్ అనిపించుకునేలా అగ్నికుల క్షత్రియ కులస్తులను అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు నా శాయశక్తుల పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, మనోజ్, శ్రీనివాసులు, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబర్14 ప్రభాత వార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం7,188క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో69.147టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 400, ఎన్ఎఫ్‌సికి 550, పెన్నా డెల్టాకు 50, కండలేరు వరద కాలువకు 2600 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.368 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## భూసేకరణ ప్రక్రియ ను త్వరితగతిన పూర్తి చేయాలి



**నెల్లూరు అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త** జిల్లాలో అభివృద్ధి ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని ఆయన చాంబర్‌లో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణ విషయమై రెవిన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లోని ఎన్ హెచ్ ఎ ఐ , రైల్వే, ఆర్ ఓ బి లు, ఆర్ అండ్ బి రోడ్లు, ఎ పి ఐ ఐ సి, మెగా ఇండస్ట్రియల్ హాబ్ మొదలైన ప్రాజెక్టుల కు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా అవార్డు చేసిన భూములకు సంబంధించి పొజిషన్ పూర్తయి, చెల్లింపులు జరగని వారి విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కొన్నిచోట్ల ముటేషన్స్ పెండింగ్లో ఉన్నట్లుగా గుర్తించామన్నారు. అవార్డు అయ్యాక, చెల్లింపులు చేసిన తర్వాత ముటేషన్స్ కూడా పూర్తిచేస్తేనే ఆయా భూములను సంబంధిత ప్రాజెక్టు వారికి పూర్తి స్థాయిలో అందజేసినట్లు అవుతుందన్నారు. కావున వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పనులు పూర్తిచేసి ఆయా ప్రాజెక్టుల పనులు పురోగతి సాధించేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకు రోజువారీ సమీక్షలు తప్పనిసరి అన్నారు. అభివృద్ధి ప్రాజెక్టులను పట్టాలెక్కిచ్చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నందున, అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, నెల్లూరు , ఆత్మకూరు, కావలి ఆర్డీఓలు నాగ సంతోష్ అనూష, పావని, వంశీకృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి ఎస్ ఇ లు దేశ్ నాయక్, గంగాధర్ సోమశిల ప్రాజెక్టు ఎస్ ఇ వెంకట రమణా రెడ్డి , ఎన్ హెచ్ ఎ ఐ ప్రతినిధులు, వివిధ ప్రాజెక్టుల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యన్‌డిఎ కూటమి ప్రభుత్వ పతనం దగ్గరలోనేఉంది
### చంద్రబాబు చెప్పేవన్ని పచ్చిఅబద్ధాలు
### వైసిపి మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజం



**కావలి, నవంబర్ 14 ప్రభాతవార్త** యన్‌డిఎకూటమి ప్రభుత్వపతనం దగ్గరలోనే ఉందని వైసిపి మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. వైసిపి కావలినియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాసంలో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కాకాణి తనదైనశైలిలో రాష్ట్రప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చెప్పేవన్ని పచ్చిఅబద్ధాలేనని, ఈ ప్రభు త్వానికి అతికొద్దిసమయంలోనే ఎంతో వ్యతిరేకత వచ్చిందన్నారు. నారాలోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం, పవన్‌కళ్యాణ్ మాట్లాడేతీరు ఇవన్నీ చూస్తుంటే ఈ ప్రభుత్వపతనం దగ్గరలోనే ఉందనిపిస్తుందన్నారు. 2026లో జమిలి ఎన్నికలు వస్తాయన్నారు. రెండు సంవత్సరాలలోగా ఈ ప్రభుత్వం పడిపోతుందని టిడిపివారే చెబుతున్నారన్నారు. ఓటువేసి తప్పు చేశామా అని అనుకుంటున్నారన్నారు. రాబోయే రోజుల్లో తప్పకుండా వైసిపిప్రభుత్వం వస్తుందన్నా రు. ఉమ్మడి నెల్లూరుజిల్లాలో పదికిపది అసెంబ్లి స్థానాలు, కందుకూరుతోకలిసి పదకొండు అసెంబ్లి స్థానాలు, రెండు పార్లమెంటు నియోజకవర్గాల్లో విజ యం సాధించి జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇస్తామ న్నారు. బడ్జెట్‌లో సూపర్‌సిక్స్ పథకాలకు ఏవిధ మైన నిధులు కేటాయించబడలేదన్నారు. ఇక ఆ పద కాలకు స్వస్తిచెప్పినట్లేనన్నారు. ఉచిత యిసుక, మ ట్టి, మద్యం మొత్తం మాఫియాలుగా తయారైపోయి అనేకరకాలుగా దోపిడి చేస్తున్నారన్నారు. కరెంటు చార్జీలు పెంచననిచెప్పిన చంద్రబాబు ప్రస్తుతం వినియోగదారులపై అధికభారం మోపుతున్నార న్నారు. అదేవిధంగా డిస్కం సంస్థలు ఏవిధంగా ని ర్వీర్యం చేస్తున్నారో చూస్తున్నామన్నారు. స్మార్ట్‌మీ టర్స్ రైతులకు బిగించమని చెప్పేధైర్యం చంద్రబాబు నాయుడుకు ఉందా అని ఆయన ప్రశ్నించారు.

**కక్షలు కార్పణ్యాలకు స్వస్తిచెప్పకపోతే తగినమూల్యం :** వైసిపి నాయకులమీద, కార్యకర్తలమీద, సోషల్‌మీడియావారిపై అనవసరమైన కేసులుపెట్టి వేధించడం, నిర్భందించడం దారుణమని మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దుయ్యబట్టారు. దీనికి ఖచ్చితంగా తగినమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరికలు చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినట్లుగా తప్పుచేసినటువంటి వారు ఎవరైనాసరే, ఎక్కడున్నాసరే, సప్తసముద్రాల అవతలదాగిఉన్నాసరే తీసుకువచ్చి తగినవిధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. కక్షపూరిత రాజకీయాలుచేస్తూ వైసిపి నాయకులను, కార్యకర్తలను ఇబ్బందిపెడితే చూస్తూ ఊరుకునేదిలేద న్నారు. నాయకులను, కార్యకర్తలను రక్షించుకుంటా మన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయ ని పోలీసు అధికారులు, ప్రభుత్వఉద్యోగులు అధికారపార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తూ కష్టాలుకొ నితెచ్చుకోవద్దని హితవుపలికారు. ఈ సమావేశంలో వైసిపి కావలినియోజకవర్గ ఇన్‌చార్జి, కావలి మాజీఎ మ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో కావలినియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. రామాయపట్నంపోర్టు, జువ్వలది న్నె ఫిషింగ్ హార్బర్ వైసిపిపాలనలోనే పూర్తిచేయడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వపాలనలో ఉన్నవారు కావలిట్రంకురోడ్డు నిర్మాణం, కళుగోళమ్మ దేవస్థానం వద్ద ఫ్లైఓవర్‌బ్రిడ్జి, దగదర్తి విమానాశ్రయం, సంగం బైపాస్ కెనాల్ పనులు చేయకుండా కక్షపూరితంగా వ్యవహరిస్తూ కాలంగడుపుతున్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటిపై విమర్శలు సంధించారు. గోరంతపనులు చేసి కొండంతగా చెప్పుకోవడం ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వంవారికి అలవాటుగా మారిందని ఎద్దేవాచేశారు. వైసిపి నాయకులను, కార్యకర్తలను, సోషల్‌మీడియావారిని ఏ విధంగా భయభ్రాంతులకు గురిచేస్తున్నారో, దాడులుచేస్తు న్నారో ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారన్నారు. పోలీ సుశాఖ న్యాయంచేయాలిగాని, అత్యంతదారుణంగా, అన్యాయంగా ప్రవర్తించగూడదని ఆయన చెప్పారు. ఇటీవల అధికారపార్టి సూచనలతో పోలీసు అధికారులు అన్యాయంగా కేసులుపెడుతున్నారన్నా రు. వైసిపికి చెందిన ఆత్మకూరి రాజేష్, కావలి పట్ట ణం బోగోలుమండలానికి సంబంధించిన నాయకులు, యంపిటిసిలకు పోలీసులు నోటీసులివ్వడం, పోలీసుస్టేషన్‌లో నిర్బంధించడం, బయటకుతీసుకెళ్లి కొట్టడం చేయడం జరిగిందని దీని పర్యవసానం చాలా దారుణంగా ఉంటుందని హెచ్చరించారు. పోలీసుఅధికారులు పద్ధతి మార్చుకోవాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంపాలనపైన తీవ్రవ్యతిరేకత వచ్చిందన్నారు. ప్రజలు ఎందుకు ఓటువేశామా అని ఆలోచిస్తున్నామన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలువచ్చినా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుంద న్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. ఏ కష్టంవచ్చినా పార్టి అన్ని విధా లుగా అందుబాటులోఉండి ఆదుకుంటుందన్నారు. ఈ సమావేశంలో వైసిపి నేతలు పాల్గొన్నారు.

## కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి : విద్యార్థులకు జడ్జి పిలుపు





**కోవూరు, నవంబం14 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ పి. చైతన్య అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయడమే కాకుండా వారికి విద్యాహక్కు చట్టం, తదితర అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యం ఒక వరం లాంటిదని, దానిని పూర్తిస్థాయిలో తీర్చిదిద్దేలా భవిష్యత్తును అందుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యాహక్కు చట్ట ప్రకారం ఆరు నుంచి 14 సంవత్సరాలు వయస్సు గల ప్రతి విద్యార్థి తప్పనిసరిగా బడిలో ఉండి చదువుకోవాలన్నారు. అమ్మాయిలు కష్టపడి చదివితే కుటుంబాన్ని పూర్తిగా బాగు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. పాఠశాలలో నేర్చుకునే అంశాలు జీవితంలో ఏదో ఒక రోజు తప్పక ఉపయోగపడతాయన్నారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి పోటీతత్వాన్ని తప్పక అలవాటుచేసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థిలో నేర్చుకోవాలనే ధ్యాస తప్పక కలిగి ఉండాలన్నారు. నెహ్రూకు చిన్నపిల్లలంటే మహా ఇష్టమని అందుకు గానూ తన జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవాలని ఆశించారన్నారు. అందుకు గానూ ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేది బాలల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు





ఇంకా లోక్ అదాలత్ సభ్యులు న్యాయవాది రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీరాణిలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు నృత్య రూపకాలు అలరింపజేశాయి. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ప్రథమ బహుమతి బి. రక్షిత, ద్వితీయ బహుమతి ప్రవల్లిక, మూడవ బహుమతి ఫరీద్‌లకు సీనియర్ జడ్జి చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## జవహర్‌భారతి కళాశాలకు తనకు ఎంతో అనుబంధం ఉంది
### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి





**కావలి, నవంబర్ 14 ప్రభాతవార్త** కావలి జవహర్‌భారతి కళాశాలకు, తనకు ఎంతో అనుబంధం ఉందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి జవహర్‌భారతి కళాశాల వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా కళాశాల యంయం హాల్‌లో గురువారం రాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. వారిని కళాశాల యాజమాన్యం స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. ఈ జవహర్‌భారతి కళాశాలలో విద్యార్థిగా చదివి, ఇక్కడే అధ్యాపకుడిగా పనిచేశానన్నారు. విద్యార్థులకు విధ్యను బోధించానన్నారు. కావలి శాసనసభ్యుడిగా కావలికి సేవచేసుకోవడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. జవహర్‌భారతి కళాశాలలో చదువుకున్న ఎంతోమంది ఉన్నతస్థాయిల్లో ఉన్నారన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలతో కావలిపై ఉన్న ప్రేమతో 1956వ సంవత్సరంలో ఈ కళాశాల జవహర్‌భారతిగా నామకరణం చేసుకుందన్నారు. 1954వ సంవత్సరంనుండి కళాశాల యాజమాన్యం పలువురికి గౌరవజీవిత సభ్యత్వాలు అందచేయడం శుభపరిణామమన్నారు. ఎంతోమంది విద్యార్థులకు విద్యనందించిన కళాశాల జవహర్‌భారతి అన్నారు. ప్రతి విద్యార్థి ఇష్టంతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. తల్లిదండ్రులకు, గురువులకు మంచిపేరు తేవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ వేడుకల్లో ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ జి.సతీష్‌రెడ్డికి జవహర్‌భారతి గౌరవ జీవిత సభ్యత్వాన్ని ఎమ్మెల్యే దగుమాటి చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, జవహర్‌భారతి డిగ్రి కళాశాల కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి, బిజెపి అగ్రనేత కర్నాటి ఆంజనేయరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్పీకర్‌గా ఎంపికైన రఘురామకృష్ణంరాజుకి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే



**కందుకూరు, నవంబర్ 14, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో గురువారం శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఎంపికైన రఘురామకృష్ణంరాజుకి అభినందనలు తెలిపిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు.

## ఉత్కంఠంగా ఇసుక రీచ్‌ల టెండర్లు ప్రక్రియ



**నెల్లూరు అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ శంకరన్ హాల్లో ఇసుక రీచ్‌ల టెండర్ల ప్రక్రియ ఉత్కంఠంగా సాగింది. జాయింట్ కలెక్టర్ కార్తీక్, మైనింగ్ అధికారుల పర్యవేక్షణలో ఇసుక రీచ్‌ల కేటాయింపుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ సాగింది. మొత్తం 8 సీల్ టెండర్లు వేయగా. అప్పారావు పాలెం పల్లిపాడు ఇసుక రీచ్‌లు సంబంధించి చివరగా ముగ్గురు ఖరారు కాగా లాటరీ పద్ధతిలో జెసి కార్తీక్ నిర్ణయించారు. అప్పారావుపాలెం కి సంబంధించి మిలీనియం స్టీల్స్ దక్కించుకోగా పల్లిపాడుకు సంబంధించి భరణి కుమార్ దక్కించుకున్నారు. ఇసుక టెండర్ల ప్రక్రియ అనుక్షణం ఉత్కంఠగా సాగింది.

## రవీంద్రభారతిలో బాలల దినోత్సవ వేడుకలు



**నెల్లూరు,నవంబరు14 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక నవాబుపేటలోని రవీంద్ర భారతి ఇంగ్లీషుమీడియం పాఠశాలలో గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జోనల్ ఇన్‌చార్జ్ శ్రీహరి, శ్రీనివాసులురెడ్డి, ప్రిన్సిపాల్ నిరుపమ లు పాల్గొని విద్యార్థులకు వివిధ రకాల పోటీలను ఇనిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తలి ్లదండ్రులు తదితరులుపాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్‌ను సత్కరించిన గునుకుల



**నెల్లూరు, నవంబరు 14 ప్రభాతవార్త-విద్య** రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను గురువారం రాష్ట్రరాజధానిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, కోర్ కమిటి సభ్యులు గునుకుల కిషోర్ మర్యాధపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రిని గునుకుల శాలువా కప్పి, అరుదైన మెక్కలను అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లాలో రాజకీయ పరిస్థితులు,పర్యాటకంగా జిల్లాలో చేయ్యాల్సిన పనులు, నూతనప్రాజెక్టుల ఏర్పాటు తదితర అంశాలపై వారు ఇరువురు చర్చించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రశాంత్‌గౌడ్,శంకర్,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్సి డ్రస్ పోటీలల్లో అలరించిన కాకతీయ పాఠశాల విద్యార్థులు



**కావలిరూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త :** డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో జవహర్‌భారతి కళా శాల లోని యంయం హాల్‌నందు బాలల దినోత్సవ సంద ర్భంగా గురువారం జరిగిన ఫ్యాన్సి డ్రస్ పోటీల్లో కావలి కోఆ పరేటివ్ కాలనీల్లోని కాకతీయ ఇంగ్లీషు మీడియ పాఠశాల విద్యార్థులు పాల్గొని వివిధ వేషధారణల్లో అలరించడం జరిగి ంది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకతీయ ఇంగ్లీషుమీడియం పాఠశాల డైరక్టర్ మంజుల, ప్రధానోపాధ్యాయురాలు ఫైవ్‌రోజ్, అద్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చేజర్లలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



**చేజర్ల నవంబర్ 14 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన చేజర్లలలో గురువారం 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంబించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కాగా బాలల దినోత్సవంను గ్రంథాలయం నందు నిర్వహించి పాఠశాల విద్యార్ధిని, విద్యార్థులకు విద్యతోపాటు గ్రంథాలయాల్లో పుస్తక పఠనాన్ని అలవరచుకోవాలని తెలియజేశారు. నెహ్రుగురించి విద్యార్థుకలు తెలియజేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపీణి చేశారు. ఈకార్యక్రమంలో గ్రంథాల అధికారిని కల్పన, ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవతిసుబ్బారావు పాల్గోన్నారు.

## సిదిలావస్థకు చేరుకున్న ట్యాంకు తొలగించాలి



**సీతారామపురం నవంబర్ 14 ప్రభాతవార్త :** ఒక్కప్పుడు సీతారామపురం గ్రామానికి మంచి నీటి కొరతను తీర్చిన రాజుగారి కాలనీ నందు గల వాటర్ ట్యాంకు నేడు సిధిలావస్థకు చేరుకుంది.సుమారు 25 వేల లీటర్ల నీటి నిలువగల వాటర్ ట్యాంకు సిదిలావస్థకు రావడంతో గత 8 సంవత్సరాలుగా నీటిని నిలువ చేయడం లేదు. అయితే సిదిలావస్తులో ఉన్న ట్యాంకును తొలగించి మరొక మంచినీటి ట్యాంకు నిర్మించాలని గతంలో కాలనీ వాసులు అధికారులకు విన్నవించుకోవడంతో ఆదిశగా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు హడావుడి చేసి ఉండి పోయారు. 40 సంవత్సరాల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంకు కావడంతో పిల్లర్లు స్లాబ్ వద్ద పూర్తిగా పెచ్చులు ఊడిపోయాయి. ఏక్షణానైనా కూలి ప్రాణాపాయం జరుగుతుందో నని చుట్టుపక్కల కాలనీ వాసులు భయపడుతున్నారు.ఈ విషయమై ఇటీవల మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసి పిసి అల్లూరు రాజు ప్రస్తావించి సిదిలావస్తులో ఉన్న ట్యాంకు స్దానంలో నూతన మంచినీటి ట్యాంకు నిర్మించి ప్రజలకు మంచినీరు అందించాలని కోరారు. అయిన్నప్పటికి అధికారులు పట్టించుకోకపోవడంతో కాలనీ వాసులు గురువారం ట్యాంకు వద్ద నిరసన చేపట్టారు. మంచినీటి ట్యాంకు సిదిలావస్థలో ఉందని గతంలో అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళడంతో ట్యాంకు చుట్టు ముళ్ళకంచి ఏర్పాటు చేశారు. డేంజర్ బోర్టు పెట్టారని నూతన ట్యాంకు నిర్మాణానికి కొలతలు తీసుకున్నట్లు హడావుడి చేసి వదిలివేశారని ఏక్షణాన ట్యాంకు కూలుతుందోనని కాలనీ వాసులు భయంగా గడపుతున్నారు.

## వాగ్దానాల అమల్లో కూటమి ప్రభుత్వం విఫలం



**బుచ్చి నవంబర్ 14 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తి స్దాయిలో విఫలమైందని సిపిఎం పార్టీ బుచ్చిరెడ్డిపాళెం ప్రాంతీయ కమీటి కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు విమర్శించారు. ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు తహసిల్దారు కార్యలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యుత్ చార్జీలు పెంచబోమని,గత ప్రభుత్వం పెంచిన విద్యుత్ ట్రూఆప్ చార్జిలు రద్దు చేస్తామని చెప్పారు. అదే విధంగా స్మార్ట్‌మేటర్‌ను కూడా ఏర్పాటు చేయమని వాగ్దానం చేశారు. కానీ ప్రస్తుతం గత ప్రభుత్వం మాదిరేది వీరు కూడా 6400 కోట్ల రూపాయాలు ప్రజలపై ట్రూఆప్ చార్జీలరూపంలో భారాల రుద్దారని ఇది చాలదన్నట్లు వచ్చే సంవత్సరం 11 వేల కోట్లు ట్రూఆప్ చార్జర్ విధించేందుకు ప్రణాళిక సిద్దం చేశారన్నారు. అలాగే డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆయన ఎప్పుడు ఎం మాట్లాడుతాడో,ఏం వేషం వేస్తారో ఆయనకు తెలియదని ఎద్దేవ చేశారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా నెలకొన్నాయని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు పోతంశెట్టి శ్రీనివాసులు,పుత్తేటి మల్లికార్జున, రేకులు గుంట అంకయ్య, విస్సా మునుస్వామి,మద్దిశెట్టి సురేష్, గండవరం మల్లికార్జున. బిల్లా రఘురామయ్య, షేక్ మునీర్ అహ్మద్, షేక్ జానీభాషా, దత్తశ్రీకోటయ్య, పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## 44 వరోజు శ్రీలలితా రుద్రమహాయజ్ఞం నేడే పూర్ణాహుతి



**సంగం నవంబర్ 14 ప్రభావార్త :** సంగం తిరమన కొండపైన కొలువైవున్న శ్రీరాజరాజేశ్వరీ దేవి జ్ఞాన పీఠంలో లోక కళ్యాణం,విశ్వశాంతి ధర్మసంస్దాపనార్ద సమృద్ధి పాడి పంటలు కొరకు శ్రీలలితా రుద్రమహా యజ్ఞం గురువారం నాటికి 44 వ రోజుకు చేరుకుంది. కార్తీకపౌర్ణమి సందర్భంగా పూర్ణాహుతి నిర్వహించనుందని రాజరాజేశ్వరానందస్వామి తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉదయం భజన బృందాలు,భజన గురువులు పాల్గొని భజనలు,కీర్తనలు,భక్తి పాటలు పాడడం జరుగుతుందని స్వామి వివరించారు. యజ్ఞం అనంతరం కార్తీక దీపోత్సవం,ధ్యానం, ఆత్మజ్ఞాన బోధలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల నుండి భక్తులు పాల్గొంటారని స్వామి వివరించారు.

## ఆర్ఎస్ఆర్ లో న్యూస్ లెటర్ ప్రారంభం



**బిట్రగుంట,నవంబర్ 14,ప్రభాతవార్త :** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల లో గురువారం హ్యూమనిటీస్ అండ్ సైన్స్ డిపార్ట్మెంట్ బ్లూమ్స్ పేరుతో న్యూస్ లెటర్ ని ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి తెలిపారు.దీని ద్వారా విద్యార్థులకు,యూనివర్శిటీకి ఈ డిపార్ట్మెంట్ లో నిర్వహించే అన్ని కార్యక్రమాలు పొందుపరిచి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో ఆర్వి రమణారెడ్డి,అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఎం వినతిపత్రం



**బిట్రగుంట,నవంబర్ 14,ప్రభాతవార్త :** సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం ఇటీవల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిర్వహించిన ప్రజా పోరుకు సంబంధించి గుర్తించిన సమస్యలను వినతిపత్రం రూపంలో మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య తహశీల్దార్ మలిశెట్టి సురేష్ కుమార్ కు అందజేశారు.ప్రధానంగా విద్యుత్ ట్రూఆప్ చార్జీలు ప్రభుత్వమే భరించాలని,ఉచిత ఇసుక అందుబాటులోకి తేవాలని తదితర సమస్యలపై ఈ విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమములో ఆయనతో పాటు సిపిఎం నేతలు పాల్గొన్నారు.

## ఇళ్ల వద్దనే ఆరోగ్య సేవలు

**- కరేడు ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కే.శ్రీనివాసులు**



**ఉలవపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉలవపాడు కరేడు గ్రామాలలో గురువారం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. మన కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కే.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దీనిలో ముఖ్యంగా 18 సంవత్సరాలు పైబడినటువంటి వారి ఇంటి వద్ద వారందరికి పరీక్షలు నిర్వహించడమును, ముఖ్యంగా నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అలాగే బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇది ప్రతి శుక్రవారం, మంగళవారం రోజులు మాత్రమే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వారు ఇంటి వద్దనే నిర్వహించడం జరుగుతుందని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అన్ని సచివాలయాల పరిధిలో ఈ రోజు స్క్రీనింగ్ ప్రారంభించడం జరిగింది. ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించి ఉన్నత చికిత్స కోసం పెద్ద ఆసుపత్రులకు పంపించడం జరుగుతుంది. ఉలవపాడు వన్ టూ త్రీ సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని ఎంఎల్‌హెచ్‌పీలు లక్ష్మీనారాయణ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓలు స్వాతి, దివ్యత, ఏఎన్ఎం పద్మా, గోవిందమ్మ, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్త అల్తాఫ్ పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో బాలల దినోత్సవం

**వింజమూరు,నవంబర్14ప్రభాతవార్త:** వింజమూరులోని గంగమిట్ట అంగన్‌వాడీ కేంద్రంలో జనసేన మండల ప్రధాన కార్యదర్శి ఎస్.కె.ఇమ్రాన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు బాలల దినోత్సవాన్ని నిర్వహించామన్నారు. ముందుగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంగనవాడీ కేంద్రంలోని చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. చిన్నారులకు అవసరమైన జామెంట్రీ బాక్సులు అందించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త శారద, చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారలు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలు 23న



**ఆత్మకూరు,నవంబర్14ప్రభాతవార్త:** ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 109 సాగునీటి సంఘాలకు 23వ తేదీన ఎన్నికలు జరుగుతాయని ఆత్మకూరు జలవనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. వెంకటేశ్వర్లు తెలిపారు. ఆత్మకూరు మున్సిపల్ ఎంజిఆర్ సమావేశ మందిరంలో గురువారం సాగునీటి సంఘం ఎన్నికలకు సంబంధించి ఎన్నికల అధికారులు, అసిస్టెంట్ ఎన్నికల అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఇఇ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. ఇందులో భాగంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ప్రభుత్వం నిర్దేశించిన ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. సాగునీటి సంఘాల ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకొని చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో ఎక్కడా కూడా ఉద్యోగులు అలసత్వం వహించరాదన్నారు. ఈశిక్షణా తరగతులకు తెలుగుగంగ ప్రాజెక్ట్ ఇన్‌చార్జ్ ఎస్ఇ ఆర్‌వెంకటరమణారెడ్డి, ఆత్మకూరు రెవెన్యూ సబ్‌డివిజన్ పరిధిలోని ఆత్మకూరు, ఏఎస్‌పేట, అనంతసాగరం, చేజర్ల, సంగం, మర్రిపాడు, కలువాయి, ఉదయగిరి, సీతారామపురం మండలాలకు చెందిన తహసిల్దార్‌లు , ఎంపిడిఒలు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు. ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి శాఖలకు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.ఉదయం 150మంది ఉద్యోగులకు, మధ్యాహ్నం 120మంది ఉద్యోగులకు ఈ శిక్షణా కార్యక్రమం జరిగింది.

## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**ఆత్మకూరు,నవంబర్14ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం నేతలు కోరారు. రెండు ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ సిపిఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆత్మకూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరు బస్టాండులోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆత్మకూరు పట్టణ సిపిఎం కార్యదర్శి డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయాల్లో అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాయన్నారు. నేటికి 5నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలోని ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త పెన్షన్లు, తల్లిదండ్రులకు అమ్మ ఒడి వంటి కీలకమైన పథకాలను అమలు చేయలేదన్నారు. ఉచిత గ్యాస్ పేరుతో గ్యాస్ లబ్ధిదారులు నగదు చెల్లించిన తర్వాత 48గంటల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమచేస్తామని చెప్పినప్పటికీ ఎక్కువమంది లబ్ధిదారులకు వారి ఖాతాల్లో నిధులు జమ కాలేదన్నారు. ట్రూప్ పేరుతో కరెంట్ చార్జీలను 3400కోట్ల రూపాయలను విద్యుత్ వినియోగదారుల నుంచి ముక్కుపిండి వసూలు చేయాలని భారీగా పెంచనున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. అనంతరం ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, సిఐటియుమండల అధ్యక్షుడు ఎ.నాగయ్య, క్రెడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వాగాల శ్రీహరి, సందాని, నాగేంద్ర, యస్దాని తదితరులుపాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతకు పోటీలు దోహదపడుతాయి

### కావలి డిఎస్పి, మున్సిపల్ కమీషనర్



**కావలి, నవంబర్ 14 ప్రభాతవార్త:** విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీలు ఎంతగానో దోహదపడతాయని కావలి డిఎస్పి పి.శ్రీధర్, మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్‌లు తెలిపారు. డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి జవహర్‌భారతి యంయం హాల్‌లో బాలల దినోత్సవ సందర్భంగా గురువారం డిఆర్ పేరుమీద పట్టణ, మండలస్థాయి పాఠశాలల విద్యార్థులకు ఫ్యాన్సి డ్రస్‌పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిఎస్పి శ్రీధర్, మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందచేసి మాట్లాడారు. ఇలాంటి పోటీలు విద్యార్థులలోని నైపుణ్యతలు బయటపడతాయన్నారు. విద్యార్థుల్లో ఆనందోత్సాహాలుకూడా వెల్లివిరుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, రామ్‌సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరక్టర్ కూనం తాతిరెడ్డి, ఆర్గనైజర్‌లు జ్యోతిశ్రీ, ప్రసాద్‌రెడ్డి, ఆర్.మాల్యాద్రి, జవహర్‌భారతి ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాఠశాలలో బాలలదినోత్సవ వేడుకలు



**కావలిరూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త :** రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ పిలుపుమేరకు నెల్లూరుజిల్లా కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి ఆదేశాలమేరకు కావలి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి పొదలకూరి కళ్యాణ్ ఆధ్వర్యలో గురువారం కావలి తుమ్మలపెంటరోడ్డులోని మున్సిపల్‌పాఠశాలనందు మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి బాలలదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నెల్లూరుజిల్లా బిసిసెల్ అద్యక్షులు కమలాపురి శ్రీనివాస్‌గౌడ్, కావలిపట్టణ అద్యక్షులు పఠాన్ ఖాదర్‌బాష, కావలిరూరల్ మండల అద్యక్షులు టి.గురవయ్య, దగదర్తి మండల అద్యక్షులు పైడి రవీంద్రబాబు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## బోగోలులో బాలల దినోత్సవం



**బిట్రగుంట,నవంబర్ 14,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలు లో గురువారం వివిధ పాఠశాలల్లో బాలల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏనుగుల భావి మండల పరిషత్ పాఠశాల్లో నెహ్రూ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయురాలు క్షీభా రాణి పూల మాల వేసి నివాళులు అర్పించారు.బోగోలు గ్రంధాలయంలో కూడా 57 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభించారు.ఈ కార్యక్రమములో బోగోలు ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.రాజేశ్వరి,గ్రంధాలయాధికారి బి.శశి పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ



**ఉలవపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త :** మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు సిద్దం చేసిన వెంటనే అందించాలని ఎంపీడీఓ ఎన్.విజయ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అభివృద్ధి ప్రణాళికలు 2025-26 సంబంధించి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వీఓఏలు, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యకర్తలతో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీ డీఓ విజయ పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో ప్రణాళిక బద్దమైన కార్యచరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసి గ్రామ పంచాయతీలకు వస్తున్న నిధులు గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను కలుపుకొని చేపట్టవలసిన పనులను రూపొందించుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీ డవలప్‌మెంట్ ప్లాన్ ప్రాముఖ్యత, ఆవశ్యకతను ఆమె వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సీహెచ్ కోటేశ్వరరావు, అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఈవోఏలు, డిజిటల్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూకు పిల్లలంటే బలే ఇష్టం- ప్రధానోపాధ్యాయులు



**వలేటివారిపాలెం నవంబరు 14, ప్రభాతవార్త :** భారత మాజీప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ జన్మదిన కార్య క్రమాన్ని మండలంలోని పలు పాఠశాలల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. పోకూరు, అత్తంటివారిపాలెం అంగన్‌వాడీ కేంద్రాల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. పోకూరులో అంగన్‌వాడీ టీచరు సరస్వతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్దానిక ప్రధానోపాధ్యాయుడు కె. శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. చాచా నెహ్రూకు బాలలంటే ఎంతో ఇష్టమని ఆయన అన్నారు.నెహ్రూకి బాలలపట్ల గల ప్రేమాభిమానాలను వివరించారు.సరస్వతి మాట్లాడుతూ చిన్నారులకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకమన్నారు అత్తంటివారిపాలెంలో సూపర్‌వైజర్ సునీత అధ్యక్షతన చిన్నారులకు నెహ్రూ వేషధారణలో జన్మదినవేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్సు రాధ,భారతి,రమ తదితరులు పాల్గొన్నారు.

## సిబియస్ఇ సిలబస్ ఈ తరానికి ఎంతో అవసరం
## వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించిన మాజీమంత్రి కాకాణి



**కావలి, నవంబర్ 14 ప్రభాతవార్త :** సిబియస్ఇ విధానం ఈ తరానికి ఎంతో అవసరమని వైసిపి మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్‌మండలం గౌరవరంలోని ఆర్‌యస్‌ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాలలో గురువారం వైజ్ఞానికోత్సవ ప్రదర్శనలు మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. "ఆధునిక విజ్ఞానము, సాంకేతిక - మానవమనుగడను పెంపొందించాలి" అనే అంశంపై ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రాజెక్ట్స్ చేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలను మాజీమంత్రి కాకాణి క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. ఆర్‌యస్‌ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాల క్రమశిక్షణ, విద్యాబోధనలపై ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యస్‌ఆర్ విద్యాసంస్థల ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆయన సతీమణి ఆదిలక్ష్మి, కరస్పాండెంట్ రామిరెడ్డి బాలసాకేత్‌రెడ్డి, ఆర్‌యస్‌ఆర్ ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, రమణారెడ్డి, ఆర్‌యస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ప్రాజెక్టులను ప్రదర్శించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను వారు అభినందించారు. మాజీ మంత్రి కాకాణికి ఘనస్వాగతం పలికారు. కాకాణిని దుశ్శాలువాలతో, పూలబొకేతో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపినేతలు పాల్గొన్నారు.

## బాల కార్మికులను అరికడదాం !



**వరికుంటపాడు,నవంబర్ 14,ప్రభాతవార్త :** మండలంలో విస్తృత ప్రచారం ద్వారా బాల కార్మికులను అరికడదాం అని వరికుంటపాడు ఎస్సై రఘునాథ్ అన్నారు.గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో బాలల దినోత్సవం సందర్భంగా లార్డ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు నూనె ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలో చేపట్టనున్న బాల కార్మిక వ్యవస్ద నిర్మూలన పై అవగాహన పోస్టర్ లను ఎస్సై రఘునాథ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరికుంటపాడు మండలంలో బాల కార్మికులను నిర్మూలించడం కోసం లార్డ్ సంస్థ ముందుకు వచ్చి కార్యక్రమాలు చేపట్టడం ఆనందదాయకం అన్నారు.బాల కార్మికుల నివారణలో లార్డ్ సంస్థకు అన్ని తాము అండగా ఉంటామన్నారు.బాల్య వివాహాలను అరికట్టడం,పిల్లలపై లైంగిక దాడులను అరికట్టడం కోసం అవగాహన కార్యక్రమాలు లార్డ్ సంస్థ అధ్యక్షుడు నూనె ప్రసాద్ నిర్వహించడం హర్షనీయమని ఎస్సై రఘునాథ్ అన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక విద్యార్థులు



**ఇందుకూరుపేట, నవంబర్ 14, ప్రభాతవార్త :** మండలంలోని ముదివర్తిపాలెం విద్యార్థులు స్కూల్ గేమ్స్ అండర్-14 విభాగంలో సీహెచ్ హర్షిని అండర్-17 విభాగంలో ఏ.చిన్నారి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.సదానంతరావు తెలియజేశారు. విద్యార్థులు నవంబర్ 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు చిత్తూరు జిల్లాలోని అరగొండ ప్రదేశంలో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన పీడీ కన్నా హరయ్య, విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు.

## అసెంబ్లీ విప్‌గా ఎన్నికైన యనమల దివ్యకు శుభాకాంక్షలు
## తెలిపిన కందుకూరు పట్టణ టీడీపీ కార్యదర్శి ముచ్చు శ్రీనివాస్ యాదవ్



**కందుకూరు, నవంబర్ 14, ప్రభాతవార్త :** మహిళలకు టీడీపీ పుటినిల్లు వంటిదని కందుకూరు పట్టణ టీడీపీ కార్యదర్శి ముచ్చు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. నూతన అసెంబ్లీ విప్‌గా ఎన్నికైన తుని ఎమ్మెల్యే యనమల దివ్య యాదవ్‌కి గురువారం శ్రీనివాస్ యాదవ్ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ అధికారంలోకి రాగానే జగన్ అక్రమార్కులకు అడ్డుకట్ట వేయడంతో పాటు సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజా సంక్షేమానికి ముఖ్యంగా మహిళా భివృద్ధి పెద్ద పీట వేశారని అన్నారు. ఎన్టీఆర్ హయాంలో ఆస్తిలో ఆడ బిడ్డకు సమాన హక్కు కల్పించారని గుర్తు చేశారు. మహిళలు రాజకీయాల్లోకి వచ్చే విధంగా ప్రోత్సహించారని అన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చాక డ్వాక్రా సంఘాలను ప్రోత్సహించి ఆర్థికంగా రాజకీయంగా ప్రోత్సహించారని అన్నారు. ఇళ్ల స్థలాలు, రైతు బజారు, ఇసుక రీచ్‌లు కూడా డ్వాక్రా అక్క చెల్లమ్మలకు ఇచ్చారని పేర్కొన్నారు. ఆడ పిల్లల చదువును ప్రోత్సహిస్తూ ఆయన పాలనలో 8,9,10 తరగతుల విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారన్నారు. 33 శాతం రిజర్వేషన్లతో రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించారని తెలిపారు. నూతనంగా అసెంబ్లీ విప్‌గా కీలకమైన పదవిని దక్కించుకున్న యనమల దివ్య తనకు వచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ముచ్చు శ్రీనివాసరావు కోరారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ సర్వేకు సహకరించాలి



**లింగసముద్రం, నవంబర్ 14, ప్రభాతవార్త :** లింగసముద్రం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎన్‌సీడీ 3.0 క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభించారు. గురువారం లింగసముద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ రమేష్ ప్రారంభించి సర్వేను పర్యవేక్షించారు. అదేవిధంగా పెద్దపవనిలో డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి జరిగే ఎన్‌సీడీ 3.0 వెర్షన్ సర్వేను ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్‌ఎంలు ఆశా కార్యకర్తలు బృందంగా ఏర్పడి రోజుకు కనీసం 5 ఇండ్లు 18 సంవత్సరాలునిండిన స్త్రీలు, పురుషులను స్క్రీనింగ్ చేస్తారని చెప్పారు. అసంక్రమిత వ్యాధులు ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు, రొమ్ము క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ ముందస్తు పరీక్షలు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తారని అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు పరీక్షలు చేయాలని సూచించారు.

## ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**ఉలవపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ గారపాటి గోపిచంద్ ప్రకాష్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు గురించి విద్యార్థులకు వివరించారు. ఉలవాపడు డిగ్రీ కళాశాల లెక్చరర్లు మాణిక్యరరావు, బాబురావు, స్వామి, హరితలను ఈ సందర్భంగా ఆహ్వానించగా బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వారు విద్యార్థులకు వివరించారు.

## సంబంధిత అధికారికి పెనాల్టీ



**నెల్లూరు, నవంబర్ 14, ప్రభాతవార్త-వైద్యం :** ఏప ప్రాంతాలలో అయితే ట్రాన్స్‌ఫార్మర్లు ఎక్కువగా ఫెయిల్యూర్స్ ఉన్నాయో అవితగ్గించకపోతే ఆయా ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో ఉన్న పరిధిలో ఉన్న అధికారికి వాటికి అయ్యే ఖర్చుని పెనాల్టీ వేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ విజయన్ హెచ్చరించారు. గురువారం నెల్లూరు రూరల్ డివిజన్ అధికారులతో విద్యుత్ భవన్‌లో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయన్ అధికారులతో మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా 24 గంటలు చేయాలని తెలిపారు. 33 కేవీ లైన్స్, 11 కేవీ లైన్స్ పెట్రోలింగ్ చేసినందు వల్ల మనకు లోపాలు వెంటనే తెలుస్తాయని తద్వారా మనం వెంటనే రెక్టిఫై చేసుకునే దానికి అవకాశం ఉంటుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్యూర్స్ ఎక్కువగా ఉన్నాయని, దీని వల్ల సంస్థ నష్టపోతుందన్నారు. వ్యవసాయ వినియోగదారులకు తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా ఇవ్వాలని అధికారులకు తెలిపారు. తొమ్మిది గంటల మెరుగైన విద్యుత్ సరఫరా రైతులకు ఇవ్వాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చి ఉన్నారని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్స్ మైంటైనెన్స్ తప్పనిసరిగా చేయాలని తెలియజేశారు. వినియోగదారునికే ఇచ్చే విద్యుత్ బిల్లు ఐఆర్‌డీఏ ద్వారా స్కానింగ్ చేసి బిల్లు ఇవ్వాలని, మ్యానువల్ బిల్లింగ్ ఎక్కడ జరగకూడదు అని హెచ్చరించారు. వినియోగదారునికి స్కానింగ్ ద్వారా ఖచ్చితమైన రీడింగ్ తీసి బిల్లును సకాలంలో ఇవ్వడం మన సంస్థ ప్రథమ కర్తవ్యం అని అన్నారు. పీఎం సూర్యఘర్ ముఫ్తి బిజిలి యోజ న పథకంను వినియోగదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈపథకం కింద లబ్ధి పొందేందుకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.పీఎంసూర్యఘర్.జీవోవీ.ఇన్‌లో రిజిస్టర్ చేసుకుని ప్రభుత్వ రాయితీ ద్వారా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా ప్రజలు, వివిధ శాఖల ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలు భవనాల మీద సోలార్ రూఫ్ టాప్ నెలకొల్పుకోవచ్చని తెలిపారు. అధికారులు ప్రతి ఒక్క అంతరాయాన్ని ఉర్జామిత్రలో పొందుపరచాలని తద్వారా వినియోగదారుని మెసేజ్ వెళ్తుందని తెలిపారు. సిబ్బంది మీటర్స్ మార్చిన, డిస్కనెక్షన్ చేసిన వెంటనే డిపార్టుమెంట్ ఇచ్చిన ట్యాబ్స్‌లో పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్స్ డివిజన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఏ.సోమశేఖర్‌రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్ రాము, భాను నాయక్, చిన్న స్వామి నాయక్, సుబ్రహ్మణ్యం,అసిస్టెంట్ ఆఫీసర్ సుబ్బారావు, ఏడుకొండలు, అసిస్టెంట్ ఇంజనీర్ టెక్నికల్ ధనలక్ష్మి, అసిస్టెంట్ ఇంజనీర్స్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్, జూనియర్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

## కలిగిరిలో గ్రంథాలయ వారోత్సవాలు.

**కలిగిరి, నవంబర్15, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన కలిగిరిలో57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రంథాలయ బాండాగారి ఆత్మకూరి సురేంద్రబాబు తెలిపారు. దరిశి పవన్‌కుమార్ గ్రంథాలయ శాఖకలిగిరికి సంభందించి ఈనెల 16, 18వ తేదీలలోకలిగిరి జడ్పీహైస్కూల్ ,కలిగిరి ప్రాథమిక పాఠశాల విద్యార్దులకువ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ పోటీలలో గెలుపొందినవారికి గ్రంథాలయ వారోత్సవాల ముగింపుసందర్బంగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని సురేంద్రబాబు తెలిపారు.

## ఘనంగా జాతీయ బాలల దినోత్సవం



**బుచ్చి నవంబర్ 14 ప్రభాతవార్త** భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి సోషలిస్టు భావ జాలం కలిగిన మహనీయులు జవహర్‌లాల్ నెహ్రూ నవంబర్ 14 వ తేదిన జన్మించారని డాక్టర్ చీదరాల చెన్నయ్య పేర్కున్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్బంగా నారాయణపురం పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవంలో ఆయన మాట్లాడుతు బాలల సాంగత్యంలో ఎన్నో నవ్వులు పూస్తాయని ఆయన ప్రగాఢవిశ్వాసం కనుకనే ఆయన జన్మదినోత్సవాన్ని జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నారని ఆయన తెలిపారు. పేరెంట్స్ కమీటి చైర్మన్ మాట్లాడుతు రేపటి తరం బాగుండాలని నేటి బాలలే రేపటి పౌరులు అని నెహ్రూ గారు అన్నారని తెలిపారు. ఉపాధ్యాయురాలు తుమ్మల కల్పన మాట్లాడుతు బాలలంతా ఆయనను చాచా నెహ్రూ అని ప్రేమతో పిలుచుకుంటారని అలాగే చాచా నెహ్రుకు బాలలంటే ప్రాణమని తెలిపారు. వ్యాసరచన, క్విజ్, వకృత్వ పోటీలలో గెలిచిన వారికి బహుమతులు, చాచా నెహ్రూ ప్రతిభా పురస్కారాలు అందజేశారు. " బంగారు బాల్యం ,ప్రతిజ్ఞ " చేయించారు. ఈకార్యక్రమంలో బి రాజమ్మ, నాగమణి, సంపూర్ణమ్మ, పేరెంట్స్ కమీటి సభ్యులు గుమ్మాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**దుత్తలూరు, నవంబర్ 14, ప్రభాతవార్త** : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక విశ్వతేజ పాఠశాలలో ఘనంగా వేడుకలను కరస్పాండెంట్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిన్నారులచే కేకును కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ దేశానికి ప్రథమ ప్రధానమంత్రి గా విశేష సేవలందించిన మహా నీయుడు నెహ్రూ అని కొనియాడారు. చిన్నారులు అంటే చాచా నెహ్రూ కి ఎంతో అభిమానమని అందుకే ఆయన జయంతిని బాలలదినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు కిరణ్, శివరామ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**కలువాయి నవంబర్ 12 ప్రభాతవార్త** బాలల దినోత్సవ వేడుకలను మండలంలోని పాఠశాలల నందు నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మండలంలోని తెలుగురాయిపురం, ఎంపిపి పాఠశాల నందు గురువారం జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్బంగా బాలల దినోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయులు జి.వి మురళీకృష్ణా ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మురళీ కృష్ణా కాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్ధులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి ప్రోత్సహక బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్‌వి కృష్ణారెడ్డి, తల్లిదండ్రుల కమీటి సభ్యులు పాల్గొన్నారు. **శ్రీ వివేకానంద పాఠశాల :** అదే విధంగా కలువాయిలో శ్రీ వివేకానంద పాఠశాల నందు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా విద్యార్దులకు నృత్య, క్రీడలు, డ్రాయింగ్ నిర్వహించి ప్రోత్సహ బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీదర్‌రెడ్డి, పాఠశాల ఇంచార్జి సుధీర్, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యం దిశగా కృషి చేయాలి




**ముత్తుకూరు, నవంబర్ 14, ప్రభాతవార్త** విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో పాటు చదువుపై దృష్టి కేంద్రీకరించి జీవితంలో పైకి రావాలని, దేశానికి తోడ్పడాలని అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ పేర్కొ న్నారు. గురువారం ముత్తుకూరులోని అదానీ విద్యా మందిర్‌లో జరిగిన బాలల దినోత్సవ కార్యక్రమంలో సిఇఒ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ప్రతి ఒక్కరినీ శక్తివంతం చేస్తుందని, ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని అన్నారు. విద్య, కమ్యూనిటీ హెల్త్, సస్టైనబుల్ లైవ్లీహుడ్, డెవలప్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డెవలప్‌మెంట్ అనే నాలుగు ప్రధాన రంగాలలో స్థానిక కమ్యూనిటీకి సాధికారత కల్పించడానికి అదానీ గ్రూప్ కట్టుబడి ఉందన్నారు. అనంతరం విద్యార్థులుకు సీఎం సర్టిఫికెట్లు, మెడల్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అదానీ విద్యా మందిర్ ప్రిన్సిపాల్ జె శ్రీనివాసరావు, ఎకెపిఎల్ కార్పొరేట్ అఫైర్స్ హెడ్‌కెఎం రామ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్‌కి త్రిబుల్ ఎఫ్ సహకారం ఎనలేనిది



**ముత్తుకూరు, నవంబర్ 14, ప్రభాతవార్త** స్కూల్‌కి త్రిబుల్ ఎఫ్ సహకారం ఎనలేనిదని పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య పేర్కొన్నారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పౌరులు భావితరాలకు ఆదర్శంగా ఉంటారన్నారు. చిన్నతనం నుండి కష్టపడి చదువుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధికమించవచ్చని తెలిపారు. స్కూళ్లకు సంబంధించి త్రిబుల్ ఎఫ్ ఇండ్రస్ట్రీ ముందుకు రావడం చాలా సంతోషం అన్నారు. గతంలో కూడా స్కూలుకు సంబంధించి కార్పొరేటర్స్ కూడా ఇవ్వడం జరిగిందని అలాగే జెమిని ఆయల్ కంపెనీ కూడా అదనపు గదుల నిర్మాణం కోసం పరిశీలించిందన్నారు. ఈ గదిలో నిర్మాణం పై పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బ్రహ్మానందం, ఎంపిటిసి విజయ్ కుమార్ రెడ్డి, పోచూరు చెంగారెడ్డి, కంపెనీ ప్రతినిధులు డిజిఎం హెచ్ ఆర్, అడ్మిన్ పి. శేఖర్ రెడ్డి, డిప్యూటీ మేనేజర్ సిఎస్ఆర్, హెచ్ఆర్ ఏ సునీల్ బాబు, ఎంపిపియుపిఎస్ పంటపాలెం హెచ్ఎం కృష్ణమోహన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి భావిభారత నిర్మాతలు




**రాపూరు నవంబర్ 14 ప్రభాతవార్త** నేటి బాలలే రేపటి భావిభారత నిర్మాతలని గోనుపల్లి ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.వాసంతి తెలిపారు. బాలల దినోత్సవం సందర్బంగా గురువారం గోనుపల్లిలోని ఎంపిపిఎస్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతు భారతదేశ మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రుకు బాలలు అంటే ఎంతో ఇష్టమని అన్నారు. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్బంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రుచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్దిని విద్యార్దులకు చాకెలేట్లు మిఠాయిలు పంచిపెట్టారు. పాఠశాల ఉపాధ్యాయురాలు పి.విజయలక్ష్మీ పలువురు విద్యార్దిని విద్యార్దులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## జవహర్‌లాల్ నెహ్రూ చేసిన సేవలు మరువలేనివి



కోవూరు, **నవంబర్ 14** ప్రభాతవార్త భారతదేశ తొలి ప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు మరువలేనివని గ్రామ సర్పంచ్ వై. విజయ అన్నారు. కోవూరులో ఉన్న పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో గురువారం 57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్బంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయడం ద్వారా అనేక విజ్ఞాన విషయాలను తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రధానో పాధ్యాయురాలు పద్మరేఖ, లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి, ఏ. సుబ్బారావు, ఆర్.సత్యనారాయణ, పలుసూచనలు చేశారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం



**విడవలూరు, నవంబర్ 14, ప్రభాతవార్త** వెలసియున్న శ్రీదత్తసాయిబాబా గుడిలో గురువారం విశేషపులు నిర్వ హించారు. ఉదయం అభిషేకాలు, అర్చనలు, అలంకరణ చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అయ్యప్ప స్వా మిభక్తులకుఅన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా చేబోలు వెంకయ్య, రాజేశ్వర్లు వ్యవహరించారు. ఆలయ అర్చకులు మధుస్వామి పాల్గొన్నారు.

## అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి



**సైదాపురం, నవంబర్ 14, ప్రభాతవార్త** సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, ఆ యన సతీమణి భువనేశ్వరిపై, అదే విధంగా మంత్రి నారా లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణిపై, అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వారి కుటుంబ సభ్యులను టార్గెట్ చేస్తూ తీవ్ర వరుసపదజాలంతో పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పెమ్మసాని దిలిప్ చౌదరి ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులు గురువారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియాలో వైసీపీ శ్రేణులు కొంత మంది చేసే పోసులు చాలా దారుణంగా ఉంటున్నాయని, వారి వెనుకలా ఉన్న నాయకులను ఎంతటి వారైనా వదలకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కరణం శ్రీనివాసులు నాయుడు, కీర్తిపాటి రాజశేఖర్‌రాజు, కేపీ రాజు, అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, మేడికొండ రమణయ్య నాయుడు, వరిగొండ సురేంద్ర, మునియ్యానాయుడు, కృష్ణమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 25 నుంచి 108 ఉద్యోగుల సెమ్మె



**కోవూరు, నవంబర్ 14, ప్రభాతవార్త** : 108 అంబులెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సుధీర్ఘ కాలంగా సమస్యల పరిష్కారం కానందున తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నెల 25 నుంచి సమ్మెకు వెళ్తున్నామని 108 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈ. నాగరాజు తెలిపారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరిరెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 108 వ్యవస్థల్లో నిర్వహణ సంస్థలను మార్పు చేసే ప్రతి సారి ఉద్యోగులు గ్రాడ్యువిటీ, ఎరెండ్లు, ఇంక్రిమెంట్లు వాటిని చెల్లించకుండానే సంస్థలు వెళ్లిపోతుండడంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. 2017 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం జీవో నెంబర్ 40 ద్వారా 108లో పనిచేసే ప్రతి ఉద్యోగికి ప్రతినెల 4 వేల రూపయాలను నేరుగా చెల్లించేవారన్నారు. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం దానిని రద్దు చేసి ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం జీవో నెం.49ని పునరుద్ధరించాలన్నారు. ముఖ్యంగా 108 ఉద్యోగులకు ప్రతి నెల జీతాల చెల్లింపులో తీవ్ర జాప్యం అవుతుందని, దీని వలన తమ కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి నెల 5వ తేది లోగా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో 108 ఉద్యోగులు, ఎస్కే మహమ్మద్ ఆలీ, వేణులు ఉన్నారు.

## కిడ్స్ వరల్డ్‌లో ఆకట్టుకున్న నృత్యరూపకాలు




కోవూరు, **నవంబర్ 14, ప్రభాతవార్త** : కోవూరులోని కిడ్స్ వరల్డ్‌లో గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులు ప్రదర్శించిన పలు నృత్య రూపకాలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ డి. భారతి ప్రత్యేకంగా చొరవ తీసుకుని విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక రూపాలను బయటకు వచ్చేలా ప్రత్యేక దృష్టి పెట్టారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉన్నారు.

## ట్రూఅప్ చార్జీలు ప్రభుత్వమే భరించాలి



**కోవూరు, నవంబర్ 14, ప్రభాతవార్త**: విద్యుత్ వినియోగదారులపై ప్రభుత్వం మోపిన ట్రూఅప్ చార్జీల భారాన్ని వెనక్కి తీసుకుని ఆ భారాన్ని ప్రభుత్వమే భరించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జె. వెంకమరాజు డిమాండ్ చేశారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ఎదుట గురువారం సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభు త్వం మోపిన లక్షా 20 వేల కోట్ల భారాన్ని ప్రజల నుంచివ సూలు చేయడం సరికాదన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి ఇప్పుడు ఏర్పాటు చేయడం అన్యాయం అన్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు వెలుస్తున్నాయని, దీనిని అరికట్టాలన్నారు. ఉచిత ఇసుకను ప్రజావసరాలకు మాత్రమే వినియోగించాలని, టిప్పర్లకు అనుమతి ఇవ్వరాదన్నారు. అనంతరం తహసీల్దార్ నిర్మలానంద బాబాకు వినతిపత్రం అందజేశారు. కమిటీ సభ్యులు శేషయ్య, బుజ్జయ్య, ఎస్కే బాబు, సురేష్, అఫ్రోజ్, మల్లికార్జున్‌రెడ్డి, చాన్‌బాషా, ఫాతిమా, ఉన్నారు.

## ఆకట్టుకున్న నృత్య రూపకాలు



**కోవూరు, నవంబం14 ప్రభాతవార్త** :కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూ లిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరస్పాండెంట్ నందకిషోర్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఆటల పోటీలు, నృత్య రూపకాలను ఏర్పాటు చేశారు. మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. చిన్నారులు చేపట్టిన పలు నృత్య రూపకాలు సభను అలరింపజేశాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల డైరెక్టర్ వై. అనిత, ప్రధానోపాధ్యాయులు కోటయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

## 11వవార్డు వైసిపినేత ఆత్మకూరి రాజేష్‌ను పరామర్శించి మాజీ మంత్రి



**కావలి, నవంబర్ 14 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని 11వవార్డు వైసిపి ఇన్‌చార్జి, సోషల్‌మీడియా యాక్టివిస్ట్ ఆత్మకూరి రాజేష్‌ను వైసిపి మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు పరామర్శించారు. గురువారం ఆయన నివాసానికి వైసిపినేతలతో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు వెళ్లారు. ప్రభుత్వ విధానాలపై వ్యతిరేకంగా సోషల్‌మీడియాలో పోస్టులుపెట్టాడన్న నెపంతో పోలీసులు అన్యాయంగా కేసులు బనాయించి, స్టేషన్‌కు పిలిపించి వేధిస్తున్నారని, ఇది మంచిపద్ధతికాదని నేతలు తెలిపారు. ఈ చర్యలకు తగినమూల్యం చెల్లించుకోవాల్సివస్తుందని వారు హెచ్చరికలుచేశారు. వైసిపిపార్టి అన్నివిధాలుగా అండగా ఉంటుందని, భయపడాల్సిన అవసరంలేదని మాజీమంత్రి కాకాణి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు హామీఇచ్చారు. ఆత్మకూరు రాజేష్ కుటుంబసభ్యులతో మాట్లాడారు. కాకాణి, ప్రతాప్‌రెడ్డి వెంట వైసిపి పట్టణ అద్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, తదితరనేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులు జ్ఞానసంపదను పెంచుకోవాలి



**కావలిరూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త** విద్యార్థులు యువత పుస్తకపఠనద్వారా జ్ఞాన సంపదను పెంచుకోవాలని లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలియచేశారు. కావలి వెంగళరావునగర్‌లోని ప్రభుత్వ గ్రంథాలయంలో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా మాజీ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. గ్రంథాలయంలో 57వ జాతీయ వారోత్సవాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా యం మాలకొండారెడ్డి మాట్లాడారు. గ్రంథాలయ విశిష్ఠతపై ప్రజలు పౌరసంస్థలు అవగాహన పెంచుకుని గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థులు, యువత పోటీపరీక్షలకు మరియు దేశభక్తిని పెంపొందించుకోవడానికి గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కోరారు. స్వాతంత్ర్య ఉద్యమకాలం నుండి ప్రజలను చైతన్యపరుస్తూ సామాజిక బాధ్యతను పెంపొందించాయలని తెలియచేశారు. ప్రభుత్వశాఖ గ్రంథాలయ అధికారిణి పి.సునీత మాట్లాడారు. ఈ నెల 14వ తేదీనుండి 20వ తేదీవరకు గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగానిర్వహిస్తున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పి.జి.సెంటర్ ప్రొఫెసర్ మంజుల, సచివాలయ ఉద్యోగి సురేష్ మరియు పాఠకులు పాల్గొన్నారు.

## శనివారం పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ

**వరికుంటపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త** : ఈ నెల 16 వ తేది శనివారం పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ వేణుగోపాల్ రావు తెలిపారు. శిక్షణలో భాగంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు, జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులకు, కో ఆప్షన్ సభ్యులకు, మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు ,డిజిటల్ అసిస్టెంట్, విఒఎ లు కు గ్రామ పంచాయతీల అభివృద్ధి పై అవగాహన కల్పించడం జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ కు తప్పనిసరిగా పాల్గొనాలని ఎంపిడిఓ వేణుగోపాల్‌రావు తెలిపారు.

## పాఠశాలలో ఘనంగా బాలలదినోత్సవ వేడుకలు



**కావలిరూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త** కావలి పట్టణం గాయత్రి నగర్‌లో ఉన్న నలంద సిబియస్‌ఈ పాఠశాలనందు గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టి సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు చేతులమీదుగా బహుమతులు అందచేయడం జరిగింది. ఈ వేడుకల్లో నలంద విద్యాసంస్థల అధినేత యం.డి.మజహర్ ముఖ్యఅతిథిగా పాల్గొని చిల్డ్రన్స్‌డే యొక్క విశిష్ఠతను తెలియచేస్తూ పిల్లలంటే మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు ఎంతో ప్రేమఅని అందుకే పిల్లలంతా ఆయనను చాచానెహ్రూ అని పిలిచేవారని తెలియచేశారు. ఆయన జన్మదినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని బాలలకు ప్రేమను, సంరక్షణను, నాణ్యమైన విద్యను ఇవ్వడమే బాలలదినోత్సవ ముఖ్య ఉద్దేశమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్లు వహీం, ఫహీం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కావలి పోలీసులు నిస్పక్షపాతంగా వ్యవహరించాలి !



**కావలి, నవంబర్ 14 ప్రభాతవార్త** కావలి పోలీసులు నిస్పక్షపాతంగా వ్యవ హరించాలని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, కావలి మాజీఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కోరారు. కావలి డిఎస్పి పి.శ్రీధర్‌ను వైసిపినేతలతో మాజీ ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా ఆయన డిఎస్పితో మాట్లాడారు. కావలి పట్టణంలో వైసిపి సోషల్‌మీడియా సానుభూతిపరులపై పోలీసులు నిస్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. అలాగే పోలీసులకు వైసిపి కార్యకర్తలు, సోషల్‌మీడియా వ్యక్తులుకూడా ఫిర్యాదులు ఇస్తారని వాటినికూడా పరిశీలించాలని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కోరారు. తప్పు ఒకసైడే ఉండదని, రెండుసైడ్లు తప్పు ఉంటుందని డిఎస్పి దృష్టికి తీసుకువెళ్లారు. తమపైన అతిఘోరంగా పోస్టులుపెట్టారని వాటిపైనకూడా కంప్లైంట్‌లు ఇస్తామన్నారు. ఏకపక్షంగా నిర్ణయం తీసుకోకుండా నిస్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. వైసిపి సోషల్‌మీడియావారిని అధికారపార్టీ సూచనలతో సరైన కారణం లేకుండా నిర్బంధించడం, కొట్టడం, దుర్భాషలాడడం జరుగుతుందని ఆయన డిఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. మీమీద తమకు నమ్మకం ఉందని త్వరలో వీటిపై చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఒకవేళ న్యాయం చేయకపోతే న్యాయపరంగానే పోరాడతామని డిఎస్పికి తెలిపారు. మాజీ ఎమ్మెల్యేవెంట వైసిపినేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, చెన్ను ప్రసాదరెడ్డి, దామిశెట్టి శ్రీనివాసులునాయుడు, దామిశెట్టి సుధీర్‌నాయుడు, తదితర వైసిపినేతలు పాల్గొన్నారు.

## పశు గ్రాసాల సాగుకు వంద శాతం రాయితీ

**వరికుంటపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త** : పశువుల పెంపకం దారులు పశు గ్రాసం సాగుకు పశు సంవర్ధక శాఖ, జాతీయ ఉపాధి హామి పథకం ల ద్వారా వంద రాయితీ అందించడం జరుగుతుందనీ మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాఘవేంద్ర శర్మ తెలిపారు. ఓ ఎకరం సాగుకూ వంద శాతం రాయితీ తో రూ 32,992 లను అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం కు అర్హులు 5 ఎకరాల లోపు భూమి కలిగి ఉండి ఆ పొలం కు నీటి వసతి కలిగి ఉండాలని ,అలాగే రేషన కార్డు ,జాబ్ కార్డు ,పొలం 1-బి జెరాక్స్, బ్యాంకు పాస్ పుస్తకం జెరాక్స్ లతో సన్నకారు, చిన్నకారు రైతులు అయిన ప్రతి రైతు అర్హులని ,కాబట్టి రైతులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నా రైతులు దరఖాస్తు ఫారం తో పాటు సంబందిత పత్రాలతో రైతు సేవా కేంద్రాల్లో ఉండే పశు సంవర్ధక సహాయకులను సంప్రదించాలనీ పశు వైద్యాధికారి డాక్టర్ రాఘవేంద్ర శర్మ కోరారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



వరికుంటపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త : భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని మండలంలో వివిధ పాఠశాలల్లో ఘనంగా వేడుకలను నిర్వహించారు. వరికుంటపాడు ఉన్నత పాఠశాల్లో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో చిన్నారులు చాచా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళుల అర్పించారు. చిన్నారులు ఎంతో ఆనందంగా మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయో ధులను, మహనీయులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో విద్యార్థులు నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమము లో ఉపాధ్యాయులు మౌలాలి, చంద్రమౌలి, సుజాత, సుజిత్‌కుమారి, సుభద్ర సిబ్బంది శ్రీనివాసులు ,రంగయ్య, పోలుబోయిన ఉప్పు కొండయ్య ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు తక్షణమే పరిష్కరించండి



మర్రిపాడు, నవంబర్14ప్రభాతవార్త: ప్రజా సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మర్రిపాడు తహసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పెనుభారం మోతున్నాయని, ధరలు హద్దు అదుపు లేకుండా పెరగడంతో సామాన్య , మధ్యతరగతి ప్రజల పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. విద్యుత్ చార్జీలు పెంచమని చెబుతూ ట్రూఆఫ్‌చార్జీల పేరుతో 6,400కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. సిపిఎం మండల కార్యదర్శి రంతుల్లా మాట్లాడుతూ జగన్ పాలనలో ఇసుక ధర విపరీతంగా పెంచడం వలన భవన నిర్మాణ పనులు కుంటుపడ్డాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక అమలు చేస్తామని బాబు పదే పదే చెప్పాడు ఎక్కడా ఉచిత ఇసుక విధానం అమలు కాలేదు. ఇసుక లేక కార్మికులు కుటుంబాలను పోషించుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే మద్యం రేట్లు తగ్గిస్తామని చెప్పి ఇప్పుడు మద్యం రేట్లు పెంచడమే గాక వీధివీధిన బెల్టుషాపులు వెలిశాయి. యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పా ఎక్కడా ఆ ఊసే లేదన్నారు. సోమశిల హైలెవల్ కెనాల్‌కి బడ్జెట్ కేటాయించి మెట్టప్రాంత ప్రజల కు తాగు, సాగునీరు అందించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పి నమ్మించి న చంద్రబాబు అధికారంలోకి వచ్చి 5నెలలు గడుస్తున్నా ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్‌గౌస్, సూర్యనారాయణ, ముతకాల రామయ్య, సుధాకర్, ముప్పాల తిరుపతి, సుబ్బయ్య, సిఐటియు మండల కార్యదర్శి బంత్తల రత్నయ్య, ఐద్వా సంఘ మండల కార్యదర్శి గౌరవరం శ్యామలమ్మ, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు




విజంమూరు, నవంబర్14ప్రభాతవార్త: విజంమూరులో 57వ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అక్షర సమాజం పుట్టిన రోజు నుండి గ్రంథాలయాలు మానవసమాజానికి ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. ప్రతినిత్యం గ్రంథాలయంలో న్యూస్‌పేపర్లు, పుస్తకపఠనం వలన అనేక విషయాలను తెలుసుకోవచ్చన్నారు. మనిషి మేధాశక్తి మెరుగుపడాలంటే పుస్తకపఠనం అవసరమన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో మద్దూరు రాజగోపాల్‌రెడ్డి , గ్రంథాలయాధికారి జ్యోతి కొండయ్య, జగదీష్, చినమాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రజాపోరు



**విజంమూరు, నవంబర్14ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై ప్రజాపోరు సిపిఎం కొనసాగిస్తుందని సిపిఎం మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వింజమూరులోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్‌కు ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి పెనుభారాలు మోపుతున్నారని , ధరలు హద్దు అదుపులేకుండా పెరగడంతో సామాన్య ,మధ్యతరగతి ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయన్నారు. ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలు సిపిఐ కేంద్ర కమిటీ పిలుపుతో ఆందోళన కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఈకార్యక్రమంలో తిరుపతయ్య, చిన్న, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహాప్రతిష్ట



**సంగం నవంబర్ 14 ప్రభాతవార్త** సంగం మండలంలోని అమరపనాయుడు కండ్రిక గ్రామంలో లగడపాటి రామలక్ష్మమ్మ ఆద్వర్యంలో అత్యంత వైభవంగా ఆంజనేయస్వామి వారి విగ్రహాప్రతిష్టా కార్య క్రమాన్ని నిర్వహించారు. వేద మంత్రాలతో అత్యంత భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్టా కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో బాణా శ్రీనివాసులురెడ్డి, ప్రవీణా, కామిరెడ్డిఆదిశేషయ్య, మాలేపాటి పద్మావతమ్మ, గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, చాగంటి శ్రీనివాసులు, టి.రాధా, టి.నారాయణరెడ్డి, లలితా లక్ష్మీ, కె.సుబ్బారెడ్డి, కుంకులా లక్ష్మీ, కుంకులా సుబ్బారెడ్డి, కుంకులాలక్ష్మీ, భీమిరెడ్డి సరన్‌కుమార్‌రెడ్డి, భీమిరెడ్డిసుమన్‌రెడ్డి పాల్గొన్నారు.






























## నారాయణలో మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉచిత పరీక్షలు



**నెల్లూరు, నవంబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మధుమేహ వ్యాధి గ్రస్తులకు ఉచిత పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం సందర్భంగా నారాయణ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ జనరల్ మెడిసిన్ వైద్యులు మల్లి దొరసానమ్మ మాట్లాడుతూ మధుమోహాన్ని చక్కెర వ్యాధి, షుగర్, డయాబెటిస్ వ్యాధి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తారని, నేడు దీని గురించి అవగాహన లేని వారు చాలా తక్కువ మందే ఉంటారని, కోవిడ్ తరువాత ఈ జబ్బు భారినపడ్డ వారి సంఖ్య అధికంగా ఉందని, శారీరక శ్రమ తక్కువ ఉన్న వారికి, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకునే వారికి, ఊబకాయం ఉన్న వారికి ఈ డయాబెటిస్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఎక్కువ సార్లు మూత్రవిసర్జన చేయడం, అధికంగా దాహం వేయడం, ఆకలి ఎక్కువగా ఉండటం, అధికంగా తినడం వంటి లక్షణాలు ఉన్న వారు ఖచ్చితంగా డయాబెటిస్ పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. డాక్టర్ మేరిగ రాజేష్ కుమార్ మాట్లాడుతూ శారీరక శ్రమ, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం, వ్యాయామం చేయకపోవడం, అధిక బరువు, మానసిక ఒత్తిడి మధుమేహం వచ్చేందుకు ముఖ్య కారణాలని తెలిపారు. మధుమేహం వచ్చిన తరువాత చికిత్సలు తీసుకునే బదులు అది రాకముందే జాగ్రత్తలు పాటించడం మంచిదన్నారు. ఇందుకోసం పోషక పదార్ధాలు ఉన్న ఆహారం తీసుకోవడం, జంక్ ఫుడ్‌కి దూరంగా ఉండటం, సమయానికి నిద్ర రోజుకు కనీసం 30-40 నిమిషాలుస్విమ్మింగ్, సైక్లింగ్, వాకింగ్ వంటి వ్యాయామాలు చేయడం, మానసిక ప్రశాంతత పాటించడం వలన షుగర్ వ్యాధి భారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని, ఒక వేళ షుగర్ వ్యాధి వచ్చినా నియంత్రణలో ఉంచుకుంటే గుండె, కిడ్నీ, కంటి సంబంధిత జబ్బుల భారిన పడకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. డయాబెటిస్ నిర్ధారణ అయిన వెంటనే కంటి పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమని, ఫండస్ ఎవాల్యుషన్ చేయించుకోవాలని, కంటి సంబంధిత పరీక్షల కొరకు అత్యాధునిక పరికరాలు శస్త్ర చికిత్సలకు ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని, ఈ సదుపాయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మధుమేహదినోత్సవం సందర్భంగా నారాయణ జనరల్ హాస్పిటల్లో ఒక ప్రత్యేక బయాబెటిక్ చెకప్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఫాస్టింగ్ ప్లాస్మా గ్లూకోజ్, పోస్ట్ ప్రాండియల్ ప్లాస్మా గ్లూకోజ్, ఈసీజీ, యూరిన్ మైక్రో అల్బుమిన్, ఫండ్స్ ఎగ్జామినేషన్, సిరం క్రియేటివ్, వారికి డాప్లర్ లేదా డెక్సా స్కాన్ పరీక్షలను హాస్పిటల్లో అడ్మిట్ అయిన వారిక 50 శాతం రాయితీతో చేస్తున్నామన్నారు. నారాయణ విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ పొంగూరు నారాయణ అన్ని వర్గాల వారికి వైద్యం అందుబాటులో ఉండాలని నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా కొన్ని సంవత్సరాలుగా వేల మంది రోగులకు ఉచితంగా చికిత్సలు అందిస్తున్నామని, సామాజిక సేవలో భాగంగా డయాబెటిక్ చెకప్‌అందుబాటులో ఉంచడం జరిగిందని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్యాకేజీ నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ వి.మహేష్, మహీధర్‌రెడ్డి, డాక్టర్ టి.సునంద, డాక్టర్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## తగు జాగ్రత్తలతో మధుమేహాన్ని జయించవచ్చు



**నెల్లూరు, నవంబర్ 14, ప్రభాతవార్త- వైద్యం** జంక్ ఫుడ్‌లకు దూరంగా ఉంటూ సరైన ఆహారాన్ని తీసుకుంటూ శరీరానికి తగినంత వ్యాయామాన్ని అందిస్తే మధుమేహాన్ని జయించవచ్చని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎంబీబీఎస్ ఎండీ కన్సల్టెంట్ ఫిజిషియన్, డయాబెటాలజిస్టు డాక్టర్ పెంచల ప్రసాద్ తెలిపారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురష్కరించుకుని గురువారం మెడికవర్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంచల ప్రసాద్ మాట్లాడుతూ మారిన జీవనశైలితో పాటు సరైన అవగాహన లేకపోవడంతో మధుమేహ వ్యాధి భారిన పడుతున్నారన్నారు. ప్రతి పది మందిలో ఒకరు షుగర్ వ్యాధి భారిన పడుతున్నారని, అయితే తమకు డయాబెటిస్ ఉందని చాలా మందికి అవగాహన లేకపోవడమే ఈ వ్యాధి తీవ్రతకు కారణమని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రాణాలు తీస్తున్న అనేక ప్రమాదకర వ్యాధుల జాబితాలో డయాబెటిస్ తొమ్మిదో స్థానంలో ఉందన్నారు. మానవ రక్తంలో అధిక మోతాదులో చక్కెర నేరుగా కలవడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ దెబ్బ తింటోందని వివరించారు. ఈ వ్యాధి కారణంగా అరికాళ్లు, కంటి నరాలు, గుండె, కిడ్నీలపై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. డయాబెటిస్ అనేది ఒక రకమైన జన్యుపరమైన రుగ్మత, ఇది ఒక తరం నుండి మరొక తరానికి వ్యాపిస్తుందని, మరో రకం డయాబెటిస్ మీ జీవనశైలి, చెడు అలవాట్ల కారణంగా వస్తుందని తెలిపారు. ఒక సారి మధుమేహం వచ్చిందంటే దానిని పూర్తిగా నిర్మూలించలేని పరిస్థితి అన్నారు. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం, ఆహార అలవాట్లను మార్చుకోవడం తప్ప వేరే మార్గం లేదన్నారు. ప్రతి రోజు కనీసం గంట వాకింగ్, సైక్లింగ్, జాగింగ్, స్కిప్పింగ్ లేదా శారీరక వ్యాయామంతో గూడిన ఆటలు చేయడం మంచిదన్నారు. స్మోకింగ్‌కు దూరంగా ఉండాలని, స్ట్రెస్ తగ్గించుకోవాలని, కనీసం రోజులో 15 నుంచి 20 నిమిషాల పాటు ధ్యానం, యోగా, డీప్ బ్రీథింగ్ వ్యాయామాల ద్వారా స్రెస్‌ను తగ్గించుకోవచ్చన్నారు. ఫ్యామిలీలో ఎవరికైనా డయోబెటిస్ ఉంటే ఖచ్చితంగా ఏడాదికి ఒక్క సారైన ప్రతి ఒక్కరూ హెల్త్ స్క్రీనింగ్ చేయించుకోవడం మంచిదని సూచించారు.

## సాలిపేట ఎంపీపీ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



**గుడ్లూరు, నవంబర్ 14, ప్రభాతవార్త** గుడ్లూరు మండలంలోని సాలిపేట ఎంపీపీ పాఠశాలను ఎంఈఓ గోవర్ధన్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో బోధన చేయాలని చెప్పారు. వర్షం కురుస్తున్నప్పటికి అత్యధిక మంది స్కూల్ రావడం పట్ల అభినందించారు. 23మందికి ఏపీఏఏఆర్ పూర్తి చేయడం జరిగింది. అనంతరం విద్యార్ధులకు చిల్డ్రన్స్‌డే శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్ధులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్.రమణారావు పాల్గొన్నారు.

## ఎంపిటిసిలు,సర్పంచ్‌లకు శిక్షణా కార్యక్రమం



సీతారామపురం నవంబర్ 14 ప్రభాతవార్త గ్రామ పంచాయితీ అభివృద్ది ప్రణాళిక పై గురువారం స్దానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఎం భాస్కర్ ఆద్వర్యంలో ఎంపిటిసి సభ్యులు ,సర్పంచ్‌లు పంచాయితీ కార్యదర్శులు మండల స్దాయి అధికారులు,సచివాలయం సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. 2025,26 ఆర్దిక సంవత్సరానికి గాను పంచాయితీలలో చేపట్టే అభివృద్ధి పనులపై అవగాహన కల్పించారు.ప్రతి గ్రామాన్ని అభివృద్ది పథంలో ముందుకు తీసుకొని వెళ్ళడమే ప్రభుత్వ లక్ష్యంగా అందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో విఐపిఆర్‌డి భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల నుంచి భారీగా వర్షాలు

విడవలూరు, నవంబర్ 14, ప్రభాతవార్త మండలంలో రెండు రోజుల నుండి భారీగా వర్షాలు నమోదు కావడం ప్రజలకు తప్పని తిప్పలు ఒకవైపు రైతులు నారుమడులు పెంపకం, మరోవైపు నాటు వేసేందుకు సిద్ధంగా ఉన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు. జోరుగా కురిసిన వర్షాలకు ముదివర్తి గ్రామంలో నారుమడలు నిట మునిగాయి. అలాగే మండలంలో ఎస్సీ ఎస్టీ కాలనీలలో ఇళ్లల్లోకి, వీధుల్లో వర్షపు నీరు నిల్వ చేరాయి. ప్రజలు బెంబేలెత్తుతున్నారు.

## రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు జేబీఆర్ విద్యార్థులు



**కోవూరు, నవంబం14 ప్రభాతవార్త :** గుడివాడలో ఈ నెల 16,17,18 తేదీ ల్లో జరగనున్న అండర్-19 రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు కోవూ రులోని జేబీఆర్ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులుఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు పి. సుకుమార్, పి. సాత్విక్,జె. చిన్నకోటయ్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటీ సాయితేజ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సర్వే పారదర్శకంగా చేపట్టాలి



**కోవూరు, నవంబం14 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని సచివాలయాల ఉద్యోగులు ప్రస్తుతం చేపడుతున్న ఎంపీసీఐ సర్వే స్కిల్ డెవలప్‌మెంట్ సర్వేలను పారదర్శకంగా చేపట్టేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం సచివాలయ ఉద్యోగులకు సర్వే కార్యక్రమాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రతి ఇంటికి జీయో ట్యాకింగ్ చేయడమే కాకుండా అక్షరాస్య సర్వే కూడా పక్కాగా నిర్వహించాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సంబంధించి చేపట్టే సర్వే కూడా ప్రజలకు అర్థమయ్యే రీతిలో వారికి వివరించి ఆ వివరాలను నమోదు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## సోషల్ మీడియా కేసులతో భయపడాల్సిన పనిలేదు..ధైర్యంగా ఉండండి



**బిట్రగుంట, నవంబర్ 14, ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గంలో వైసీపీ సోషల్ మీడియాలో ఉత్సాహంగా ఉండేవారి పై అధికార పార్టీ నేతలు పెట్టే కేసులు కోసం ఏవ్వరూ భయపడాల్సిన పని లేదని,ధైర్యంగా ఉండాలని మాజీ శాసన సభ్యులు,వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి భరోషా ఇచ్చారు.మండలంలోని ముంగమూరులో గురువారం ఓ ప్రవేటు కార్యక్రమములో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయన పాత్రికేయులతో మాట్లాడారు ఇటీవల అధికార పార్టీ వారు సోషల్ మీడియాలో ఉత్సాహంగా ఉండేవారిని భయభ్రాంతులకు గురి చేసేలా కేసులునమోదు చేస్తున్నారు.వీటిని పరిశీలించేందుకు జిల్లాలోతన ను, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిని టాస్క్‌ఫోర్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి భాధ్యతలను అప్పజేప్పారన్నారు.ఆయన వెంట మండల వైకాపా కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్,పార్టీ నేతలు రమణయ్యానాయుడు,మేకల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వెలగని వీధిలైట్లు.. చీకట్లో వీధులు



**గుడ్లూరు, నవంబర్ 14, ప్రభాతవార్త** గుడ్లూరు మెయిన్ బజార్‌లో బస్టాండ్ వద్ద నుంచి గాంధీ బొమ్మ వరకు వీధి దీపాలు గత నెల రోజుల నుంచి వెలగడం లేదు.రాత్రి 8గంటలు దాటితే షాపులు మూసివేసినచో ఈ బజార్‌లో చిమ్మచీకట్లే. ఈ చీకటి రోడ్డు నిండా గుంతలు ఏర్పడ్డాయి. వీటికి తోడు వీధి కుక్కల దాడులు భయాభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ రోడ్డు మీద రాత్రుళ్ల పాదచారులు నడిచి వెళ్లాలంటే దేవుడు కనిపిస్తాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యను త్వరగా పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకొంటున్నారు. నిన్నటి రాత్రి ఈ చీకటి రోడ్డులో నడుచుకొంటు వెళ్తున్న ఒక వ్యక్తిపై వీధి కుక్కలు దాడి చేయబోతున్న సమయంలో ఆ వ్యక్తి కర్ర సహాయంతో ప్రమాదం నుంచి బయటపడ్డానని తెలిపారు. సమస్యలను త్వరగా పరిష్కరించమని అధికారులను స్థానికులు వేడుకుంటున్నారు.